క్లుప్తంగా

పాఠశాల నిర్మాణానికి స్థల పరిశీలన

మైల్వార్ పాఠశాలకు నిధులు మంజూరు



స్థల పరిశీలన చేస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్ రెడ్డి తదితరులు

దుద్యాల్: మండల పరిధిలోని చిలుముల మైల్వార్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్ రెడ్డి, మండల విద్యాధికారి విజయరామారావ్‌లు గ్రామ శివారులోని 225 సర్వే నంబర్‌లో 30 గుంటల ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈ పాఠశాల నిర్మాణానికి పీఎంశ్రీ పథకం ద్వారా రూ.40 లక్షల నిధులు మంజూ య్యాయని అధికారులు తెలిపారు. విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీవాణి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శేఖర్, పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, నర్సిరెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి అనుసంధానం చేయాలి

డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి



మాట్లాడుతున్న భీంరెడ్డి

కుల్కచర్ల: జాతీయ ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయ శాఖకు అనుసంధానం చేయాలని డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కుల్కచర్ల మండల అధ్యక్షుడు ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. మంగళవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో దీర్ఘకాలిక రుణాలు సైతం మాఫీ కాలేదన్నారు. ప్రస్తుతం కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉండటంతో వారి సహకారం లేకపోవడంతో కేవలం రూ. 2లక్షల రుణమాఫీ చేసిన విషయాన్ని వారు గుర్తు చేశారు. కేంద్రం సైతం రైతుల రుణమాఫీని బాధ్యతగా తీసుకుని దీర్ఘకాలిక రుణాలను సైతం మాఫీచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు భరత్ కుమార్ రెడ్డి, మోర వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కనీస సౌకర్యాలు కల్పించాలి

దర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీందర్



దీక్షలో ధర్మసమాజ్ పార్టీ నాయకులు

అనంతగిరి: పేదలకు ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు కల్పించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్టీ పిలుపు మేరకు వికారాబాద్‌లోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట మంగళవారం రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం దీక్షలతోనైన దిగి రావాలన్నారు. రాష్ట్రంలో 3కోట్ల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీలకు, అగ్రకుల పేదలకు అన్ని వసతులు కల్పించాలన్నారు. తమ డిమాండ్లు సాధించే వరకు ఉద్యమాన్ని ఆపేదిలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలని వినతి



సీహెచ్ఓకు వినతి పత్రం అందజేస్తున్న ఆశ వర్కర్లు

బంట్వారం: లెప్రసిసర్వే, పల్స్ పోలియో పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరుతూ కోట్‌పల్లి మండల ఆశ వర్కర్లు మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సీహెచ్ఓ ఖయ్యూంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 2023 నుంచి పెండింగ్ డబ్బులు తమకు అందలేదన్నారు. మళ్లీ ఈ నెల 2 నుంచి లెప్రసి సర్వే చేయాలంటూ అధికారులు చెబుతున్నారని, పెండింగ్ డబ్బులు విడుదల చేయించి కొత్తగా సర్వే చేయించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు స్పందించి పెండింగ్ డబ్బులను వెంటనే విడుదల చేయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు అమృత, వినోద, శోభారాణి, ప్రమీల, సుమిత్ర, ఇందిరమ్మ, విజయ, రత్నమ్మ, ఈశ్వరమ్మ, అండాలు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతకు పెద్దపీట

- మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారానికి చర్యలు
- పాఠశాలల్లో ఆహార కమిటీల నియామకం
- ఆదేశాలు జారీ చేసిన విద్యాశాఖ



మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న నిర్వాహకులు

దౌల్తాబాద్: పాఠశాలల్లో నాసిరకం భోజనానికి చెక్ పెట్టేందుకు విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. నాణ్యమైన ఆహారం అందించేందుకు ఉపాధ్యాయులతో ఆహార కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశాలిచ్చింది. ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేసింది. ప్రధానోపాధ్యాయుడు కన్వీనర్‌గా, ఉపాధ్యాయులు సభ్యులుగా కమిటీలు ఏర్పాటు చేయాలంటూ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి రోజూ మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ఆహార కమిటీలపై ఉంటుంది.

విధులు నిర్వహిస్తూనే..

మండలంలో 8 ఉన్నత, 8 ప్రాథమికోన్నత, 35 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో ముగ్గురితో ఆహార కమిటీలు ఏర్పాటు చేయాలి. హెచ్ఎం కన్వీనర్‌గా, ఇద్దరు సీనియర్ ఉపాధ్యాయులు సభ్యులుగా కమిటీలో ఉంటారు. వీరు బడుల్లో విధులు నిర్వహిస్తూనే మధ్యాహ్న భోజనం అమలుపై దృష్టి సారించాల్సి ఉంటుంది. వంటలో వాడుతున్న వస్తువులను పరిశీలించాలి. కారంపొడి, అల్లంవెల్లుల్లి, కూరగాయలు, నూనె నాణ్యమైనవి వాడేలా తగిన చర్యలు తీసుకోవాలి. పాఠశాలలో వంట చేసే ప్రదేశం శుభ్రంగా ఉండే విధంగా బాధ్యతవహించాలి. రోజూ వంట చేసే సమయంలో ఫొటోలు తీసి వాట్సాప్‌లో ఉన్నతాధికారులకు పంపాలి. వాటిని విద్యాశాఖ యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలి. ఈ కమిటీలను ప్రభుత్వ బడులతో పాటు కస్తూర్బాలో అమలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

వీరిదే బాధ్యత..

పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజనం నిర్వహణకు ఈ కమిటీ సభ్యులే బాధ్యత వహించాలి. నాణ్యత లేని వస్తువులు వాడితే వెంటనే వెనక్కి పంపాలి. కొన్ని పాఠశాలల్లో ఇంటి వద్ద వండుకుని తెస్తున్నారు. అలా తీసుకురాకుండా పాఠశాల వద్దే వండేవిధంగా చర్యలు తీసుకోవాలి. ఆహారం నాణ్యతగా లేకుంటే ఈ కమిటీ సభ్యులే బాధ్యత వహించాల్సి ఉంటుంది.

ఆదర్శంగా తీర్చిదిద్దుతా

తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి



ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు: తాండూరు నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తాండూరు పట్టణంలో ప్రజా పాలన విజయోత్సవ సంబరాలను మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్నపరిమళ్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చౌక్ నుంచి పట్టణంలోని ప్రధాన కూడళ్ల మీదుగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. తాండూరు మున్సిపాలిటీతో పాటు నియోజవకవర్గంలోని గ్రామాలను ఆదర్శంగా తీర్చి దిద్దడమే తన లక్ష్యమన్నారు. దశాబ్దాలుగా పెండింగ్‌లోని పనులను తను ఎమ్మెల్యే అయ్యాక పూర్తి చేయించామన్నారు. ప్రధానంగా ప్రతీ కుటుంబానికి విద్యా, వైద్యం అందించేలా కృషి చేస్తున్నానన్నారు. పట్టణంలో కాలుష్యం తగ్గించడంతో పాటు పారిశుద్ధ్య సమస్య లేకుండా అభివృద్ధి పనులు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు నీరజాబాల్‌రెడ్డి, ప్రభాకర్‌గౌడ్, విజయాదేవి, భీంసింగ్‌రాథోడ్, సోమశేఖర్, రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ జుబేర్‌లాల, మున్సిపల్ మేనేజర్ నరేందర్‌రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఆర్థిక భరోసా..

ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా మహిళలకు రుణాలను అందించి ఉపాధి అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తోందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. మంగళవారం తాండూరు పట్టణంలో లక్ష్మి స్వయం సహాయక పొదుపు సంఘం సభ్యురాలు జ్యోత్స్నకు బ్యూటీ పార్లర్ ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం రూ.3లక్షలు మంజూరు చేసిందన్నారు. దీంతో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్నపరిమళ్‌తో కలిసి పార్లర్‌ను ప్రారంభించారు. మహిళలు స్వయం ఉపాధి కల్పించుకునేందుకు ఆర్థిక భరోసా కల్పిస్తామన్నారు. మహిళలను లక్షాధికారులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు.

సీఎం సహాయ నిధితో పేదలకు మేలు



నవాబుపేట: చెక్కు పంపిణీ చేస్తున్న కాలె యాదయ్య

ఎమ్మెల్యే కాలె యాదయ్య

నవాబుపేట: సీఎం సహాయ నిధితో పేదలకు మేలు కలుగుతుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 14 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆర్థికంగా వెనకబడిన వారికి ఇది ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్య సేవలు చేయించుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గీతాసింగ్ నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటయ్య, మధుసూదన్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వడ్డె రాములు, సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

యాలాలలో..



యాలాల: చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

యాలాల: మండలంలోని పగిడియాల గ్రామానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును మంగళవారం ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అందజేశారు. గ్రామానికి చెందిన బెస్త నర్సప్ప, నర్సింహులు, గవ్వల శేఖర్, మల్లమ్మలకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పేద, మధ్యతరగతి ప్రజలకు సీఎంఆర్ఎఫ్ పథకం వరం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ నర్సింహులు గౌడ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కుల్కచర్ల: రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు డీఎస్ లక్ష్మికుమారి పేర్కొన్నారు. మంగళవారం చౌడపూర్ గ్రామ పరిధిలోని వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రైతులు ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పరిమళ, ఏఈఓ విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

గోశాలకు ఉచితంగా మేత

బంట్వారం: నాగసాన్‌పల్లి సమీపంలోని లైఫ్ ఫౌండేషన్ గోశాలకు కంకనాలపల్లికి చెందిన మధుసూదన్‌రెడ్డి ఉచితంగా గోవులకు మేత అందజేశారు. ఈ సందర్భంగా లైఫ్ ఫౌండేషన్ ప్రతినిధులు పవన్‌కుమార్ అభినందించారు.

సమగ్ర సర్వే దరఖాస్తుల కంప్యూటరీకరణ

ధారూరు: మండల పరిషత్ కార్యాలయంలో బీసీల కుల గణన దరఖాస్తులను కంప్యూటరీకరణ చేస్తున్నామని ఎంపీడీఓ నర్సింహులు తెలిపారు. కులగణన చేసిన ఎన్యుమరేటర్లు తప్పులు నమోదు చేయకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. వివరాలు నమోదు చేయడంలో పొరపాటు జరుగకుండా పర్యవేక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని 34 గ్రామ పంచాయతీల్లో 12,413 కుటుంబాలను సర్వే చేశారని, సోమవారం వరకు 4,233 దరఖాస్తులను కంప్యూటరీకరణ చేయించామన్నారు.

తాండూరు రూరల్‌లో..

తాండూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను వేగవంతంగా చేయిస్తున్నామని ఎంపీడీఓ విశ్వప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో మొత్తం 33 గ్రామాల్లో 15,600 కుటుంబాల సర్వే పూర్తి చేశామని పేర్కొన్నారు. ఇందులో 12 వేల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయించామని తెలిపారు.



ధారూరు: కంప్యూటరీకరణను పరిశీలిస్తున్న ఎంపీడీఓ నర్సింహులు

ప్రతిభకు వైకల్యం అడ్డుకాదు

ఎంపీడీఓ శ్రీనివాస్



దౌల్తాబాద్‌లో మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీనివాస్

దౌల్తాబాద్: వైకల్యం శరీరానికేకాని వ్యక్తిగత వికాసానికి అడ్డంకి కాదని ఎంపీడీఓ శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అవయలోపాన్ని, వైకల్యాన్ని అధిగమించి ఎందరో ఉన్నత శిఖరాలను చేరుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సాయన్న, కమిట్‌మెంట్స్ సిబ్బంది దస్తప్ప తదితరులు పాల్గొన్నారు.

బంట్వారంలో..

బంట్వారం: బంట్వారం, కోట్‌పల్లి మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీఓలు రాములు, డానియల్, ఎంఈఓలు చంద్రప్ప, వెంకటేశ్వర్‌రావు, ఎంపీఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బొంరాస్‌పేటలో..

బొంరాస్‌పేట: ఆత్మవిశ్వాసంలో ప్రతి ఒక్కరికీ దివ్యాంగులు దిక్సూచిగా నిలుస్తున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శేరి రాజేశ్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. మండల దివ్యాంగుల సమాఖ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బ్యాటరీ ట్రైసైకిళ్లు అందజేశారు. పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేశ్, దుద్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుటి శేఖరయ్య తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్‌లో..

కొడంగల్: ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేశ్ పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడి హోదాల్లో దివ్యాంగులకు నెలకు రూ.6వేలు పింఛన్ ఇస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలో నల్ల బ్యాడ్జీలతో వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు సుధీర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈదయ్య బాబు, మహిళా నాయకురాలు సుమతి తదితరులు పాల్గొన్నారు.

తప్పనిసరిగా మెనూ పాటించాలి

మండల విద్యాధికారి విజయరామారావు



దుద్యాల్: మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న విజయరామారావు

దుద్యాల్: మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం తప్పనిసరిగా వడ్డించాలని మండల విద్యాధికారి విజయరామారావు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిలుముల మైల్వార్ యూపీఎస్ పాఠశాలలో ఆయన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యంపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. భోజనం తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పౌష్టికాహారం పెట్టాలన్నారు. హెచ్ఎం శ్రీవాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి..

పరిగి: గురుకులాల్లో విద్యార్థులకు అందిస్తున్న భోజన వసతుల పరిశీలనకు వెళ్తున్న ప్రజాప్రతినిధులను, నాయకులను పోలీసులు అడ్డుకోవడం సరికాదని మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్‌కుమార్ హెచ్చరించారు. పట్టణ కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో మున్సిపల్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు భోజన వసతులను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ అశోక్‌కుమార్ మధ్యాహ్న భోజన వసతులను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కలుషిత ఆహారం తిని మృతి చెందుతున్న ప్రభుత్వం ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, ప్రవీణ్‌రెడ్డి, తాహేర్, రవికుమార్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలి కుటుంబానికి చెక్కు పంపిణీ



ఉపాధ్యాయురాలి కుటుంబ సభ్యులకు చెక్కు అందిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

యాలాల: అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందిన ఉపాధ్యాయురాలి కుటుంబానికి పీఆర్‌టీయూ రూ.లక్ష పాలసీ డబ్బును మంగళవారం అందజేశారు. మండల పరిధిలోని బెన్నూరు పాఠశాలలో ఇంగ్లీషు ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న సవితా గత నెలలో మృతి చెందింది. పీఆర్‌టీయూ సంఘంలో క్రియాశీలక సభ్యత్వం కలిగిన ఆమెకు సంఘం తరఫున పాలసీ క్లెయిమ్ చెక్కును జిల్లా అధ్యక్షుడు కడియాల చంద్రశేఖర్, ప్రధా న కార్యదర్శి అమర్‌నాథ, గౌరవ అధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి క్రిష్టారెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ



పడి వెలిగిస్తున్న మధుసూదన్‌రెడ్డి కుటుంబ సభ్యులు

పెద్దేముల్: మండల పరిధిలోని జనగాం గ్రామం అయ్యప్ప నామ స్మరణతో మార్మోగింది. మంగళవారం గ్రామానికి చెందిన దొర్ల మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన స్వగృహంలో అయ్యప్ప స్వామి మహాపడి పూజ నిర్వహించారు. అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన స్వాములు పాటలు పాడారు. ఈ పడిపూజకు తాండూరు ప్రాంతంతో పాటు కొడంగల్, పరిగి, వికారబాద్ నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీలు



కొడంగల్: ర్యాలీలో పాల్గొన్న అధికారులు విద్యార్థులు

కొడంగల్: ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులకు చెక్కులు పంపిణీ చేశారు. ఉత్తమ కార్మికులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ ఉషారాణి, కమిషనర్ బలరాం నాయక్, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంఈఓ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరిలో..

అనంతగిరి: ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న సందర్భంగా 9వ తేదీ వరకు ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. అనంతరం శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి చైర్ పర్సన్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, టీపీఓ వేణు గోపాల్, మేనేజర్ కృపాకర్, మెప్మా రవి, మెప్మా వెంకట్, ఏఈ అనిల్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ శ్రీనివాస్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ఏసు, అకౌంటెంట్ వాసవి, బిల్ కలెక్టర్లు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది రామకృష్ణ, జవాన్లు చిన్నయ్య, శ్రీను, ఆశయ్య, శంకర్, వివిధ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్ రూరల్‌లో..

కొడంగల్ రూరల్: ప్రజా పాలనా విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ ఆర్ జగదీశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు విద్యప్రియ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఉషారాణి, కమిషనర్ బలరాంనాయక్, కౌన్సిలర్ శంకర్‌నాయక్, వైద్య సిబ్బంది ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ నిఖిత, హెల్త్ సూపర్‌వైజర్ సుశీల, మధుసూదన్‌రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ మహేష్, ఏఎన్ఎం మాణెమ్మ, ఆశ కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కలిసి నడుద్దాం.. అభివృద్ధికి సహకరిద్దాం

- ఒకే పార్టీలో గ్రూపులు వద్దు
- పాత కాంగ్రెస్ నాయకులతో ఎమ్మెల్యే యాదయ్య



పాత కాంగ్రెస్ నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యాదయ్య

నవాబుపేట: ఒకే పార్టీలో గ్రూపులు వద్దని, అందరం కలిసి అభివృద్ధికి సహకరిద్దామని ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలో మంగళవారం పాత కాంగ్రెస్ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వారు మాట్లాడారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ తరుపునా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి తక్కువ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి భీంభరత్‌పై గెలిచిన విషయం తెలిసిందే. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి ఓటమి చెందినప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో మండలంలోని పాత కాంగ్రెస్ నాయకులు దీమాతో ఉన్నారు. మండలంలో పలుమార్లు ఎమ్మెల్యే యాదయ్య వాగ్వాదానికి సైతం దిగారు. ఉన్నట్టుండి ఎమ్మెల్యే కాలె యాదయ్య బీఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరాడు. దీంతో పాత కాంగ్రెస్ నాయకులు ఆయన పార్టీ మారడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. చేసేదేమీ లేక పార్టీలోనే ఉంటూ ఒక వర్గంగా కొనసాగతున్నారు. దీంతో మంగళవారం ఆయన పాత కాంగ్రెస్ నాయకులతో సమావేశమై పలు విశాలపై చర్చించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి తాము తీవ్రంగా శ్రమించామని, ఇప్పుడు మీరు అధికార పార్టీలోకి వచ్చి తమను పట్టించుకోకుండా గ్రూపులు నడుపుతున్నారని, తమకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని, తదితర విషయాలను పాత కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ విషయంలో కార్యకర్తల అనుమానాలను నివృత్తి చేశారు. వారితో ఏకీభవించిన ఎమ్మెల్యే ప్రస్తుతం అందరం ఒకే పార్టీలో ఉన్నామనే విషయాన్ని గుర్తుంచుకొని కలిసిమెలిసి ఉండాలని, ఒకే పార్టీలో గ్రూపులు.. గ్రూపులుగా విడిపోతే భవిష్యత్‌లో పార్టీకి ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. ఇక నుంచి అందరికీ పార్టీలో సముచిత స్థానం ఉంటుందని, పార్టీ కోసం పని చేసే వారికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అందరు కలిసిమెలిసి పని చేయాలని పాత కాంగ్రెస్ నాయకులతో ఎమ్మెల్యే కాలె యాదయ్య చెప్పినట్లు పలువురు నాయకులు తెలిపారు.